# పత్తి సాగుకు 19వ వారపు సలహా 28 అక్టోబర్ – 3 నవంబర్, 2019

| | అసలువర్షపాతం (మి.మీ) (ఐ.యం.డి) | | | | | అంచనావర్షపాతం (ఐ.యం.డి) | | | | | | సలహా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | అక్టోబర్ | | | | | అక్టోబర్ – నవంబర్ | | | | | | |
| తారీకు | 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 | 1 | 2 | 3 | |
| తెలంగాణా | | | | | | | | | | | | |
| ఆదిలాబాద్ | 0 | 5.8 | 0 | 0 | 0 | | 25 | 25 | 0 | 12 | 29 | నంద్యాలలో పంట కాయ పగులు దశలో వుంది. వాతావరణం పొడిగా వెలుతురతో కూడి వుంది. కలుపు తీయటం మరియు అంతరకృషి చేపట్టారు. గడ్డి మరియు వెడల్పాకు జాతి కలుపు మొక్కలు గుర్తించడమైనది. రసం పీల్చు పురుగులైన పచ్చదోమ ETL కంటే ఎక్కువ మరియు పెనుబంక, తెల్లదోమ, గులాబి రంగు పురుగు ETL కంటే తక్కువ గమనించడమైనది. పిండినల్లి ఉధృతి గ్రేడ్ -1 డ్యామేజ్ తో వుంది. వ్యాధులు ఏమి లేవు.<br>గుంటూరులో పంట ఏపు దశ నుండి పూత మరియు పిందె దశలో ఉంది. వాతావరణంతేమగా వర్షాలతో వుంది. పొలాల నుండి అధిక నీటిని తీసివేయడం జరిగింది. నిరంతర వర్షాల వల్ల కలుపు పెరుగుదల గుర్తించబడింది. పచ్చదోమ ఉధృతి అదుపు కోసం మోనోక్రోటోఫాస్ 36SL @ 1.6 మి.లి/లీ లేదా అసిఫేట్ 75 SP @ 1.5 గ్రా/లీ లేదా ఫిప్రోనిల్ 5SC@ 2 మి.లి/లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @0.4 మి.లీ/లీ లేదా అసిటామిప్రిడ్ 20 SC @ 0.2గ్రా/లీ లేదా Thiamethoxam 25 WG @ 0.2గ్రా /లీ లేదా ఫ్లోనికామిడ్ 0.3గ్రా /లీ లేదా డైఫెన్థయురాన్ @ 1.25 గ్రా/లీ నీటికి పిచికారి చేయడం జరిగింది. గులాబి రంగు పురుగు ఉధృతి అదుపు కోసం ప్రోఫెనోఫాస్ @ 2 |
| వరంగల్ | | 1 | 1 | 0 | | | 13 | 0 | 13 | 14 | 0 | |
| ఖమ్మం | 8 | 0 | 0 | 0.8 | 0 | | 18 | 0 | 0 | 15 | 10 | |
| కరీంనగర్ | 10.6 | 96 | 0 | 8.2 | 0 | | 13 | 0 | 13 | 14 | 0 | |
| మహబూబ్ నగర్ | | | | | | | 20 | 13 | 10 | 5 | 16 | |
| ఆంధ్రప్రదేశ్ | | | | | | | | | | | | |
| గుంటూరు | 3 | 0 | 0 | 2.8 | 0 | 12 | 24 | 18 | 27 | 18 | 21 | |
| ప్రకాశం | 16.8 | 3 | 0 | 0 | 0 | 15 | 15 | 36 | 40 | 21 | 52 | |

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | | మి.లీ/లీ లేదా థయోడికార్బ్ @ 2గ్రా/లీ నీటికి కలిపి పిచికారి చేయాలి.వేరు కుళ్ళు మరియు ఎండు తెగులు అధిక వర్షపాతం నిరంతరంగా కురిసిన ప్రాంతాలలో గమనించడమైనది. ఆకు మచ్చ తెగులు కూడా గమనించడమైనది.<br>**సలహా**<br>నంద్యాలలో రసం పీల్చు పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL@ 80గ్రా లేదా అసిటామిప్రిడ్ @ 40గ్రా లేదా ఫ్లోనికామిడ్ @ 80గ్రా లేదా డైఫేన్ థయురాన్ 5 @ 250గ్రా ఒకఎకరాకు పిచికారి చేయాలి. గులాబిరంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు ఒక ఎకరాకు 2 పెట్టి, అదుపులోకి రాకపోతే థయోడికార్బ్ 1.5గ్రా లేదా ప్రోఫెనోఫాస్ @ 20 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.<br>గుంటూరులో రైతులు కార్బండిజమ్ 50 WP 10g లేదా పైరక్లోస్ట్రోబిన్ 20 WG@ 10g లేదా మెటిరాం 55% + పైరక్లోస్ట్రోబిన్ 5% WG 20 గ్రా 10లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆకు మచ్చ తెగులు నివారణకు ఆకుల పై 2% $KNO_3$ పిచికారి చేయాలి. గులాబిరంగు పురుగు ఉనికిని, ఉధృతిని అంచనా వేయటానికి లింగాకర్షణ బుట్టలు @2 ఒక ఎకరాకు పెట్టాలి. వేరు కుళ్ళు మరియు ఎండు తెగులు ప్రభావిత మరియు చుట్టుపక్కల ప్రత్తి మొక్కల కోసం 0.3% కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP తో నేల తడిపి వేయడం చేయాలి. |

వర్షపాతం (మి.మీ)

| | | | | |
|---|---|---|---|---|
| <5 | 5-20 | 21-50 | 51-80 | >80 |

0.0వర్షపాతం మి.మీ (వర్షపాతం లేదు)

ఖాళీ స్పేస్ – డేటాఅందుబాటులో లేదు

మూలం : http://imdagrimet.gov.in